www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 15 నవంబర్ 2025

5

తూర్పుగోదావరి



ఘనంగా సహకార వారోత్సవం

ప్రజాశక్తి-పెరవలి

72వ అఖిల భారత సహకార వారోత్సవం సందర్భంగా ఖండవల్లి సహకార పరపతి సంఘంలో శుక్రవారం దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ భూపతిరాజు రవివర్మ మాట్లాడుతూ సహకార సంఘాల స్ఫూర్తిని, సామర్థ్యాన్ని కంప్యూటరీకరణ అమలు గురించి రైతు సమైక్యతను పెంపొందించే విధంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు అనుకుల శ్రీనివాస్, మెట్లేటి శ్రీనివాసు, టిడిపి మండల అధ్యక్షుడు వెంకటరామకృష్ణమ్మ, సిఇఒ రమణ పాల్గొన్నారు.



జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు సిబ్బంది

పట్టాలెక్కని పుష్కర ప్రతిపాదనలు

- అంచనా వ్యయం రూ.1,587 కోట్లు
- ఏడాది గడిచినా విడుదల కాని నిధులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

గోదావరి పుష్కర పనులు పట్టాలెక్కలేదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తామంటూ ప్రకటనలు చేసినా ఆచరణలో భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. అక్షరాలా రూ.1,587 కోట్ల వ్యయంతో పుష్కర పనులు చేపట్టాలని గతేడాది అక్టోబరులో తొలి సమావేశం నిర్వహించారు. నేటికీ ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడం పుష్కరాల నిర్వహణపై పాలకుల చిత్తశుద్ధికి దర్పణం పడుతోంది. వారణాసిలో గంగానది పుష్కరాలకు భారీ స్థాయిలోయాత్రికులు పోటెత్తారు. అదే స్థాయిలో ఇక్కడకు వస్తారని అధికార యంత్రాంగం అంచనాలు వేస్తోంది. గత గోదావరి పుష్కరాలలో తొక్కిసలాట నేపథ్యంలో పదుల సంఖ్యలో యాత్రికులు మృత్యువాత పడిన విషాదం విదితమే. గత అనుభవాలు పునరావృతం కాకుండా యాత్రికులకు మెరుగైన వసతులతో పాటు సౌకర్యాలు కల్పించాల్సి ఉంది. రాబోయే పుష్కరాలకు ఏడాది మాత్రమే మిగిలి ఉంది. ఇప్పటి నుంచి పనులు చేపట్టినా అప్పటికి అందుబాటులోకి వచ్చే అవకాశం లేదు. ఇప్పటికిప్పుడు నిధులు విడుదల చేసినా హడావుడిగా చేసే పనుల్లో పర్యవేక్షణ లోపిస్తే నాణ్యత కరువవుతోంది. వెరసి యాత్రికులకు ఇబ్బందులు తప్పవని స్పష్టమవుతోంది. గత పుష్కరాలకు దాదాపు మూడు కోట్ల మంది రాగా ఈసారి రెండు రెట్లు అధికంగా వస్తారని అంచనా. ఈ నేపథ్యంలో భారీ స్థాయిలో యాత్రికులను రాజమహేంద్రవరం ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. యాత్రికుల రద్దీ దృష్ట్యా ఘాట్లు, రోడ్ల విస్తరణ, కాలువల ఆధునికీకరణ, నగర సుందరీకరణవంటి పనులతో పాటు మౌలిక వసతులు కల్పించాలి.



పట్టాలెక్కని ప్రతిపాదనలు

తొలి సమావేశంలో ప్రతిపాదించిన పనులు నేటికీ పట్టాలెక్కలేదు. ప్రతిపాదనలో మొత్తం వ్యయం రూ.15,87 కోట్లు కాగా వీటిలో ప్రధానమైనవి రోడ్ల నిర్మాణం, పార్కింగ్ ఏర్పాట్లు మాస్టర్ ప్లాన్ ప్రకారం విస్తరణకు రూ.456.6 కోట్లు. గోదావరి ఘాట్ల విస్తరణ, కొత్తవి నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు అత్యవసర మార్గాలకు రూ.904 కోట్లు చొప్పున అంచనాలు రూపొందించారు. మున్సిపల్ పార్కుల ఆధునికీకరణ, తాగునీటికి రూ.27 కోట్లు, జల కాలుష్య నివారణ కాలువల అభివృద్ధి మురుగునీటి శుద్ధికి రూ.52 కోట్లు, తాగునీరు, మంచినీళ్ల పైపు లైన్ల మార్పు, రిజర్వాయర్ల మరమ్మతులకు 16.30 కోట్లు, గోదావరి బండ్ రోడ్డు వద్ద సిసి కెమెరాలకు కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు రూ.4 కోట్లు చొప్పున ప్రతిపాదనలను ప్రభుత్వానికి అందజేశారు. వీటిన్నింటితో పాటు రహదారుల విస్తరణ చేపట్టాల్సి ఉంది. నగర పరిధిలో యాత్రికుల అవసరాలకు తగ్గట్టు సుమారు 23 రోడ్ల విస్తరణ చేపట్టాలని గుర్తించారు. ప్రణాళికలు రూపొందించారు. ఇప్పటి వరకూ రహదారుల విస్తరణ పనులకు శ్రీకారం చుట్టలేదు.

అందని ద్రాక్షలా రహదారి విస్తరణ

ఇప్పటికే పెరిగిన రద్దీతో కిటకిటలాడుతున్న రహదారులు నగర జీవికి నరకం చూపిస్తున్నాయి. పుష్కరాల నేపథ్యంలోనైనా త్వరిత గతిన ప్రారంభించి ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపిస్తారని నగర వాసులు ఎదురు చూస్తున్నారు. పుష్కరాల పేరుతో ప్రధాన రైల్వే స్టేషన్ విస్తరణ పనులు ప్రారంభం అయ్యాయి. ఈ పనులు తమ ఘనత అంటూ మాజీ ఎంపీ, ప్రస్తుత ఎంపీ పోటా పోటీగా ప్రచారం చేసుకుంటున్న విషయం విదితమే. అక్కడ మున్సిపల్ ఆర్ అండ్ బి కలిసి రోడ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. ఆ దిశగా అడుగులు పడకపోవటంతో రహదారుల నిర్మాణం చేపట్టలేదు. పుష్కర నగరాలకు 5 చోట్ల నిర్మించాల్సి ఉంది. నగర కార్పొరేషన్ ఉన్నతాధికారులు పుష్కర నగరాల్లో ఏర్పాట్లపై నివేదిక సిద్ధంగా ముందుకు కదలకపోవడం విమర్శలకు దారి తీస్తోంది. పుష్కరాల్లో స్నాన ఘట్టాలు అంత్యంత కీలకమైనవి. గత పుష్కరాలకు నిర్మించిన ఘాట్లలో కొన్ని ఇప్పటికే శిథిలావస్థకు చేరుకున్నాయి. మరికొన్ని మరమ్మతులు చేయాల్సి ఉంది. 17 ఘాట్లను విస్తరించాలని పాలనా యంత్రాంగం ప్రణాళికలు రూపొందించింది. ఇవన్నీ ముందస్తు పనులు. కానీ ఇప్పటి వరకూ ఒక్క అడుగూ పడలేదు.

త్వరలోనే రహదారుల విస్తరణ

త్వరలోనే రహదారుల విస్తరణ చేపట్టనున్నాము. తొలి విడతగా కొన్ని రహదారుల విస్తరణకు ఎంపిక చేశాము. తొలి విడతలో భాగంగా రైల్వే స్టేషన్, తూర్పు రైల్వే గేటు రోడ్డు విస్తరించనున్నాము. మోరంపూడి నుంచి దాతీలో, కోరుకొండ, కాతేరు తదితర రోడ్లను విస్తరించనున్నాము. 60 అడుగులు ఉన్న రోడ్లు 80 చొప్పున, 80 అడుగులు ఉన్న రోడ్లు 100 అడుగులు చొప్పున అందుబాటులోకి తీసుకురానున్నాము

- నాయుడు, సిటీ ప్లానర్, కార్పొరేషన్, రాజమహేంద్రవరం.

కందుకూరి ఆశయాలకు తూట్లు

సిపిఎం జిల్లా కార్యదర్శి అరుణ్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

సంఘ సంస్కర్త, స్త్రీ విద్యకు పునాదులు వేసిన మహానుభావుడు కందుకూరి వీరేశలింగం పతులు ఆశాయలను నేటి పాలక వర్గం తూట్లు పోడుస్తుందని సిపిఎం కార్యదర్శి టి.అరుణ్ విమర్శించారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో హితకారిణి సమాజం ఛైర్మన్లుగా పని చేసిన వారు కందుకూరి విద్యా సంస్థల అభివృద్ధికి కృషి చేశారని, అయితే నేటి పాలక వర్గం అందుకు భిన్నంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న విద్యా సంస్థలపై పాలకవర్గం పెత్తనం చేయడం దుర్మార్గమని అన్నారు. పాలక వర్గం సభ్యులు, ఛైర్మన్‌లు ఉమెన్స్ కళాశాలలోకి వెళ్ళి విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేసేలా వ్యవహరించడం దారుణమన్నారు. పాలకవర్గ సభ్యుల తీరుపై విద్యార్థినులు ఎస్‌ఎఫ్‌ఐ నాయకులకు తెలియచేయడంతో సంఘం నాయకుడు అక్కడకు చేరుకుని పాలక వర్గ తీరును ఖండించారని అన్నారు. ప్రభుత్వంలో విలీనం అయిన విద్యా సంస్థలకు హితకారిణి సమాజానికి సంబంధం ఏమిటని ప్రశ్నించారని అన్నారు. అసలు ఆడ పిల్లల హాస్టల్‌లోకి ఎందుకు వెళ్ళారని పాలకవర్గ సభ్యులను అరుణ్ ప్రశ్నించారు. పాలకవర్గం చేస్తున్న అరాచకాలను ప్రశ్నిస్తే కేసులు పెడతారా? అని నిలదీశారు. 1905లో కందుకూరి విరేశలింగం హితకారిణి సమాజాన్ని ఏర్పాటు చేసి విద్యాసంస్థలను ఏర్పాటు చేసి తన యావధాస్తిని సమాజానికి రాశారని గుర్తు చేశారు. 1972లో ధర్మాదాయ, దేవాదాయ శాఖ పరిధిలోకి వెళ్ళాయని, అయితే కందుకూరి ఆస్తుల ఆదాయాన్ని ఎండోమెంటుకు ఖర్చు చేశారు తప్పా ఒక్క రూపాయి కూడా విద్యా సంస్థల అభివృద్ధికి ఉపయోగించ లేదన్నారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎస్‌కెఆర్ ఉమెన్స్, ఎస్‌కెఆర్ స్కూల్, ఎస్‌కెఆర్ స్కూల్‌లను ప్రభుత్వంలో విలీనం చేశారని అన్నారు. అసిస్టెంట్ కమిషనర్, పాలక వర్గ సంభ్యులు నిబంధనలు తెలుకుని ప్రవర్తిస్తే బాగుంటుందన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ నాయకులను గుండాలు అంటూ ఎసి సంభోదించడాన్ని అరుణ్ ఖండించారు. కందుకూరి వీరేశలింగం అసలు వీలునామాలో ఏమి రాశారో తెలుసుకుని అవగహన పెంచుకోవాలన్నారు. ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ తండ్రి అప్పారావు ఛైర్మన్‌గా ఉన్నప్పుడు ఈ విద్యా సంస్థల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని, అది తెలుసుకుని ప్రస్తుత పాలక వర్గానికి ఎంఎల్ఏ శ్రీనివాస్ హితబోధ చేయాలని సూచించారు. కందుకూరి విద్యా సంస్థల ఆస్తు పరిరక్షణకు అవసరమైతే అన్ని ప్రజా సంఘాలను ఐక్యం చేసి పోరాడతామని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.పవన్, నగర కార్యదర్శి కర్రి రామకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు ఎస్-ఎస్.మూర్తి, బివిఎల్.పూర్ణిమరాజు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టి.అరుణ్, నాయకులు

నన్నయలో నూతన భవనాల పరిశీలన

ప్రజాశక్తి-రాజానగరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీలో నూతనంగా నిర్మించి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న భవనాలను విసి ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, సిఎంఒ కార్యాలయ ప్రతినిధులు ఇక్బాల్, రంగా చౌదరి పరిశీలించారు. శుక్రవారం యూనివర్సిటీలో విసి ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీని మర్యాదపూర్వకంగా కలిసి విశ్వవిద్యాలయ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను చర్చించారు. నూతనంగా నిర్మించిన యూనివర్సిటీ కాలేజ్ ఇంజనీరింగ్ భవనం, ఎగ్జామినేషన్స్ భవనం, స్కూల్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ భవనాలను పరిశీలించారు. యూనివర్సిటీ నిధులతో నిర్మించిన మూడు భవనాలు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయనివిసి ప్రసన్నశ్రీ తెలిపారు. విద్యా, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ఈ భవనాలను ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.వి.స్వామి, విశ్వవిద్యాలయ అధికారులు పాల్గొన్నారు.



నూతన భవనాలను పరిశీలిస్తున్న అధికారులు

4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

ఖరీఫ్ 2025-2026 సీజన్‌కు జిల్లాలో వరి సేకరణ అంచనా 4 లక్షల మెట్రిక్ టన్నులుగా నిర్ణయించినట్లు జెసి వై.మేఘాస్వరూప్ శుక్రవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. జిల్లాలో శుక్రవారం నాటికి 5,890 ధాన్యం కొనుగోలు కూపన్లు జెనరేట్ చేయగా, 16 మండలాల్లో ఏర్పాటు చేసిన 122 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 3,695 మంది రైతుల నుంచి 27,616.360 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు తెలిపారు. రైతులకు చెల్లింపుల విషయమై ప్రభుత్వం తీసుకున్న పారదర్శక చర్యలతో, కొనుగోలు చేసిన 48 గంటల్లోపు 3,191 మంది రైతులకు రూ.56.84 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు. రైతులు తమ ధాన్యాన్ని 17 శాతం తేమ స్థాయికి ఆరబెట్టుకుని కేంద్రాలకు తెచ్చుకోవాలని జెసి సూచించారు. జిల్లాకు అవసరమైన గోనెసంచులను మొత్తం 212 ఆర్‌ఎస్‌కెల వద్ద అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. కనీస మద్దతు ధర ప్రకారం కామన్ రకానికి రూ.2,389, గ్రేడ్ ఎ రకానికి రూ.2,369 చొప్పున చెల్లిస్తారని తెలిపారు.

అనిల్ మృతికి కారకులను శిక్షించాలి

ప్రజాశక్తి-సీతానగరం

తన కుమారుడు మురాల అనిల్ దేవ్ ఆత్మహత్యకు కారకులను కఠినంగా శిక్షించాలని ఆయన తల్లి సోదరులు డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రెస్ క్లబ్‌లో సమావేశంలో వారు మాట్లాడారు. మునికూడలికి చెందిన అనిల్‌దేవ్ తల్లి మురాల లక్ష్మి, సోదరుడు సతీష్ మాట్లాడారు. కొందరు వ్యక్తుల మానసిక వేధింపులే అనిల్ ఆత్మహత్యకు కారణమని వారు తెలిపారు. పక్కింటి యువతితో లేని సంబంధం అంటగట్టి డబ్బులు డిమాండ్ చేసి, బెదిరింపులకు గురి చేశారని వాపోయారు. అనిల్ దేవ్ ఆత్మహత్యకు కారణమైన నేతుల జకరయ్య, నేతుల చక్రవర్తి (విజయ్), నేతుల వంశీ (వీర్రాజు), నేతుల సతీష్, గాడాల గ్రామానికి చెందిన చందు, పోలిమాటి సందీప్, కప్పల సతీష్, కాలుకురస వరుణ్ కుమార్ (చిన్న)పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. సీతానగరం పోలీసులు కేవలం కప్పల సతీష్, కాలుకురస వరుణ్ కుమార్‌పై మాత్రమే చర్యలు తీసుకున్నారని, మిగిలిన ప్రధాన నిందితులపై ఏ చర్యలూ తీసుకోలేదన్నారు.

నాగబాబుకు తోట పరామర్శ

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని మల్లవరానికి చెందిన సీనియర్ వైసిపి నాయకులు పల్లెల నాగబాబు ఇటీవల అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకొంటుండగా ఆయనను గురువారం వైసిపి జగ్గంపేట ఇన్‌ఛార్జి, మాజీ మంత్రి తోట నరసింహం పరామర్శించారు. తోట రామ్‌జీ, దాసరి చినబాబు, పాటి రాంబాబు, తోలేటి రామ్‌ప్రసాద్, నరసయ్య, జి.జచిట్టిబాబు, నున్నం రాంబాబు, తుమ్మల రామారావు, సీత దుర్గాబాబు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

మాజీ ప్రధాని జవహరలాల్ నెహ్రూ జయంతి పురస్కరించుకొని బాలల దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

రాజమహేంద్రవరం స్థానిక దానవాయిపేట రవీంద్ర విద్యా నికేతన్ హైస్కూల్‌లో బాలల దినోత్సవంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి ఎస్.శ్రీలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగం ప్రకారం బడుగు బలహీన వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన వారు, మహిళలు, బాలికలు, సీనియర్ సిటిజన్లకు ఉచిత న్యాయ సేవలు అందించేందుకు న్యాయ సేవాధికార సంస్థ ఏర్పాటైందని వివరించారు. డిఇఒ వాసుదేవరావు, స్త్రీ శిశు సంక్షేమ అధికారి సూర్యప్రభావతి, శ్రీదేవి, హెచ్‌ఎం రాధామాధవి పాల్గొన్నారు. అనంతరం సివిల్ జడ్జి ఎస్.శ్రీలక్ష్మి జిజిహెచ్‌లో బాలల దినోత్సవంలో పాల్గొన్నారు.



కడియంలో తయారు చేసిన ఉపకరణాలతో బాలలు

చాగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009-2010 బ్యాచ్ పూర్వ విద్యార్థులు అంబేద్కర్ సెంటర్‌లోని ఎంపిపి స్పెషల్ స్కూల్ చిన్నారుల దినోత్సవం ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్ఆర్ఎం సభ్యులు స్కూల్ చిన్నారులకు స్వీట్స్, చాక్లెట్స్ పంపిణీ చేసి, విద్యా అవసరాల కోసం స్టేషనరీ ఐటమ్స్, అలాగే స్పోర్ట్స్ కిట్ (షటిల్, రింగ్స్ తదితరాలు) అందజేశారు.

కడియం వెంకయమ్మపేట మోడల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకంపై, నీటి వధాపై వివిధ రకాల ఆటలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఇఒ వై.నాగేశ్వరరావు హెచ్‌ఎం టి.సత్యనారాయణ పాల్గొన్నారు.



రాజమహేంద్రవరంలో బాలల దినోత్సవంలో పాల్గొన్న జడ్జి శ్రీలక్ష్మి

గోకవరం రంపఎర్రంపాలెంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ ఆయా కొవ్వాడ పాపాయమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం మండలంలోని అన్ని గ్రామాల్లో జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి బాలల దినోత్సవం నిర్వహించినట్టు ఎంఇఒ డి.శారదా జ్యోత్స్న తెలిపారు.

మధుమేహంపై అవగాహనా ర్యాలీలు

ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పలుచోట్ల అవగాహనా ర్యాలీలు నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

రాజమహేంద్రవరం స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఆధ్వర్యాన ర్యాలీ నిర్వహించారు. జిల్లా వైద్యాధికారి కె.వెంకటేశ్వరరావు మాట్లాడారు. మధుమేహం చాలా ప్రమాదకరమైన వ్యాధి అయినప్పటికీ, చాలా మందికి ఈ వ్యాధి ఉన్న విషయం కూడా తెలియకుండా పోతోందని, దీని ప్రభావం శరీరంపై పలు ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుందని తెలిపారు. అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, ఆరోగ్య పరీక్షలు క్రమం తప్పక చేయించుకోవాలని, ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ డాక్టర్ బి.శ్రీదేవి, డాక్టర్ హరిచంద్ర ప్రసాద్, డాక్టర్ షమ్మీ కుమార్, డెమో సత్యవతి పాల్గొన్నారు.

నల్లజర్ల పోతవరం పిహెచ్‌సి పరిధిలో డాక్టర్ సిహెచ్.శైలజ ఆధ్వర్యంలో 12 సచివాలయాల వద్ద మెడికల్ సెంటర్లను ఏర్పాటు చేసి ప్రజలకు మధుమేహంపై అవగాహన కల్పించారు. అన్ని గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు.

ఉండ్రాజవరం జిల్లా పరిషత్ హైస్కూల్లో పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ బి.దుర్గా మహేశ్వరరావు అధ్యక్షతన అవగాహనా సదస్సు నిర్వహించారు. సుగర్‌ను నియంత్రణలో ఉంచుకొనడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం పి.రామకృష్ణ, ఉపాధ్యాయులు, సిహెచ్‌ఒ సుబ్రహ్మణ్యం, పిహెచ్‌ఎన్‌కె డివిఎల్.కుమారి, సూపర్‌వైజర్ ఎ.శ్రీరామ్మూర్తి, హెల్త్ అసిస్టెంట్ రాము పాల్గొన్నారు.



అవగాహనా ర్యాలీలో పాల్గొన్న వైద్య సిబ్బంది

ఏడాది అనంతరం పూర్తి తహశీల్దార్

ప్రజాశక్తి-నల్లజర్ల

సుమారు సంవత్సరం కాలం పాటు డిప్యుటేషన్‌పై పని చేసిన నల్లజర్ల తహశీల్దారు పి.కృష్ణారావు శుక్రవారం తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరించారు. దాదాపు సంవత్సరం పాటు నల్లజర్ల రెవెన్యూ కార్యాలయం ఇన్‌ఛార్జిల నిర్వహణలోనే ఉంది. ఎట్టకేలకు పూర్తికాల తహశీల్దారు బాధ్యతలు తీసుకోవడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు. తహశీల్దారు గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం కార్యాలయ సిబ్బంది ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సంఘం అధ్యక్షుడు సామ్యూల్ విఆర్ఒ ఆర్.లక్ష్మణమూర్తి. టి.సురేష్, కె.అరుణ, జ్యోతి, మాధవి పాల్గొన్నారు.

క్షతగాత్ర విద్యార్థులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-తాళ్లపూడి

అవసరార్థులకు ఆర్థిక సాయం అందజేయాలని వాట్సాప్ మెసేజ్ ద్వారా కోరడంతో స్పందించిన దాతల ఔదార్యం మరువలేనిదని ఎపిటిఎఫ్ జిల్లా శాఖ అధ్యక్షులు దున్నా దుర్గారావు అన్నారు. ఇటీవల వేగేశ్వరపురంలో ఆకతాయిల బైక్ విన్యాసాల కారణంగా గాయపడి చికిత్స పొందుతున్న బల్లిపాడుకు చెందిన విద్యార్థినులు బోడపాటి ధరణి, గండి శ్రీలక్ష్మి, మిల్లిమి పోసమ్మ శుక్రవారం రూ.37 వేల ఆర్థిక సాయం దుర్గారావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు స్నేహితులు అందజేశారు. దుర్గారావు మాట్లాడుతూ విద్యార్థినిలకు ఉచితంగా వైద్య సేవలందించిన సాయిస్ఫూర్తి ఆసుపత్రి సిఇఒ గూడా విజయరాజు, డాక్టర్ సుధీర్, ఆసుపత్రి సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు శేషాబాయమ్మ, పద్మావతి, కనకదుర్గ, ఉపాధ్యాయులు ఎస్.రాజశేఖర్, నాని, శంకరం, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

150 మందికి ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-తాళ్లపూడి

గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను అవసరమైన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఎంపిపి జొన్నకూటి పోసిరాజు, పెద్దేవం సర్పంచ్ టి.వెంకట్రావు, ఉప సర్పంచ్ తోట రామకృష్ణ అన్నారు. మండలంలోని పెద్దేవంలో శుక్రవారం రాజమహేంద్రవరం అకిరా కంటి ఆసుపత్రి యాజమాన్యం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజా ప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ శిబిరంలో 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా పది మందికి ఆపరేషన్ అవసరమని గుర్తించి రాజమహేంద్రవరం ఆసుపత్రికి తీసుకువెళ్లారు.

పదో తరగతి పరీక్షా కేంద్రాల తనిఖీ

ప్రజాశక్తి -దేవరపల్లి, గోపాలపురం

జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎం.అమలకుమారి, సూపరింటెండెంట్ ఉమామహేశ్వరరావు, సెక్షన్ ఇన్‌ఛార్జి రాజకుమార్ శుక్రవారం గోపాలపురం నియోజకవర్గంలోని నల్లజర్ల, దేవరపల్లి, గోపాలపురంలో పదో తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. ఎంఇఒలు ఎం.తిరుమలదాసు, కెఆర్‌ఎస్‌వి.అప్పారావుతో కలిసి పరీక్షల నిర్వహణకు పాఠశాలల సౌకర్యాలు అనుకూలంగా ఉన్నాయా లేదా అనే అంశంపై సమగ్రంగా పర్యవేక్షించారు. తనిఖీల సందర్భంగా అధికారులు పదో తరగతి పరీక్షల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు, విద్యార్థుల కోసం చేయాల్సిన సదుపాయాలు, సిసి కెమెరాలు, ఫర్నిచర్, లైటింగ్, తాగునీటి సదుపాయాలు తదితర అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నల్లజర్ల ఎంఇఒలు వై.సత్యనారాయణ, భగవతీదేవి, గోపాలపురం ఎంఇఒలు జి.శ్రీనివాసరావు, ఎ.మహేశ్వరరావు పాల్గొన్నారు.


ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి - సీతానగరం, పెరవలి

సీతానగరం మండలంలోని రాపాకలోని రైతు సేవా కేంద్రం ద్వారా రైతు భరోసా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం సొసైటీ ఛైర్మన్ నాగారపు సత్తిబాబు ప్రారంభించరాఉ. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సుంకవల్లి సత్యనారాయణ, సొసైటీ సెక్రటరీ కాట్నం వెంకటేశ్వరావు, రఘుదేవపురం సొసైటీ ఛైర్మన్ కవల గంగాధర్, చంద్రు అబ్బు, సొసైటీ పర్సన్ సింహాద్రి భాస్కర్, ముత్యాల మహేష్, గెద్దాడ త్రిమూర్తులు, చెరుకూరి ఫణి, కొత్తపల్లి కృష్ణ, విఎఎ టి.ప్రవీణ్, సుందరపల్లి చైతన్య, రావుల భవాని పాల్గొన్నారు.

పెరవలి కాపవరం సొసైటీలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం సాయంత్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కారుమూరి శేష ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ పర్సన్ నందిప శ్రీనివాస చక్రవర్తి, దాసం నాగరాజు, చేకూరి వరలక్ష్మి, పూడి గోకయ్య, సెక్రటరీ చోడపనీడి వీర్రాజు పాల్గొన్నారు.

కార్టూన్ 'నిజం'



గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను శుక్రవారం జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

తాళ్లపూడి గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ రోజూ సందర్శించాలని తహశీల్దారు లక్ష్మీ లావణ్య అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో వారోత్సవాలను ఆమె ప్రారంభించారు. గ్రంథ పాలకుడు నరేష్, గుండుబోగుల ఆదినారాయణ, ఎంఇఒ ఆంజనేయులు పాల్గొన్నారు.

పెరవలి ముక్కామల, తీపర్రు, పెరవలిలో గ్రంథాలయ వారోత్సవాల్లో ఎంఇఒ-2 షేక్ సూర్జహాన్ పాల్గొన్నారు.

సీతానగరం గ్రంథపాలకుడు టి.అరుణ్ కుమార్ ఆధ్వర్యాన నిర్వహించిన దినోత్సవంలో రెడ్ క్రాస్ సొసైటీ డాక్టర్ సత్యం రమేష్ బాబు, రిటైర్డ్ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ అధికారి సురేష్ బాబు పాల్గొన్నారు. విద్యార్థులకు చాక్లెట్లు, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి.భాస్కర రావు, వివిఎస్ నారాయణ రావు, డి.మంగరాజు, ఉపాధ్యాయులు పి.వెంకటలక్ష్మి, యమున, ప్రసూన, జ్యోతి, విధు మాస్టర్ పాల్గొన్నారు.



క్లినిక్‌లో పాల్గొన్న అధికారులు

అస్సాగో ఇండస్ట్రీ క్లినిక్ ప్రారంభోత్సవం

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని అస్సాగో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యాన గుమ్మళ్లదొడ్డిలో శుక్రవారం విలేజ్ క్లినిక్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డి.ఎంహెచ్ఒ వెంకటేశ్వర, అస్సాగో ఇండస్ట్రీస్ వైస్ ప్రెసిడెంట్ వికె.శుక్లా గుమ్మళ్ల దొడ్డి ఎంపిటిసి సత్యవతి,సెక్రటరీ రమణ కుమారి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ వైస్ ప్రెసిడెంట్ వివేక్ కుమార్ శుక్లా మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, స్థానిక ఎంఎల్ఎ జ్యోతులా నెహ్రూ సూచనలు, ప్రతిపాదన మేరకు ప్రతి శుక్రవారం విల్లేజ్ క్లినిక్ నిర్వహిస్తామని తెలిపారు. గ్రామ ప్రజలకు సులభంగా, నిరంతరంగా వైద్య సేవలందిస్తామని తెలిపారు. ఎవిపి పుల్లారెడ్డి, హెచ్ఆర్ మేనేజర్ సన్యాసి రావు, హెచ్ఆర్.ప్రసాద్, సాయిశ్రీ, ఎస్ఒ భవానీశంకర్, హెచ్ఎస్ఇ మేనేజర్ సూర్య స్వామి, రాజ్‌కుమార్ పిఆర్ఒ నిఖిల్, నాగదేవి, రాజేశ్వరి, లక్ష్మి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల కార్తీక వన సమారాధన

ప్రజాశక్తి-కడియం

కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1982-83 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు ఒకే చోట కలుసుకునేందుకు శుక్రవారం గాంధీ నర్సరీ వేదిక అయ్యింది. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని పూర్వ విద్యార్థులు తమ పిల్లాపాపలతో ఉత్సాహంగా గడిపారు. నాలుగు దశాబ్దాల వారంతా అంది వచ్చిన వాట్సాప్, ఫేస్‌బుక్‌ల ద్వారా కలుసుకున్నారు. నాటి నుంచి ఒకరి యోగక్షేమాలు మరొకరు తెలుసుకుంటూ ఆర్థికంగా సహకారాలు అందించారు. కె.త్రిమూర్తులు, రంపం వెంకటేశ్వరరావు, సిహెచ్.సూర్యనారాయణ, కర్రి యోహాను, వడ్డి పద్మనాభం, యేసు, యేసుబాబు,

నేరాలు ఘోరాలు

చైన్‌స్నాచర్ అరెస్ట్

ప్రజాశక్తి - అమలాపురం

చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. అతనిని నుంచి రూ.10 లక్షల విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం అమలాపురం జిల్లా ఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్‌పి రాహుల్ మీనా వివరాలను వెల్లడించారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టుకున్న తరువాత సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో సాధనాల వెంకటేష్ చైన్ స్నాచింగ్లకు పాల్పడుతున్నాడని తెలిపారు. దొంగిలించిన బంగారాన్ని తన అమ్మమ్మ ఇంటిలో సాధనాల వెంకటేష్ దాస్తూ అవసరం మేరకు ఖర్చు చేసుకుంటూ ఉండేవాడన్నారు. సాధనాల వెంకటేష్ ఐ.పోలవరం మండలం గుత్తెనదీవి స్వగ్రామమని, ఇతని అమమ్మ ఊరు రాయవరం మండలం చెల్లూరని తెలిపారు.. శుక్రవారం పోలీసులకు కె.గంగవరం మండలం వెంకటాయపాలెం వద్ద పోలీసులు రెక్కి నిర్వహిస్తుండగా నిందితుడు వెంకటేష్ దొరికాడన్నారు. 2023-2025 మధ్య కాకినాడ, కరప, ద్రాక్షారామం, వెంటూరు ప్రాంతాల్లో వెంకటేష్ ఆరు చైన్ స్నాచింగ్‌లు చేసినట్టు దర్యాప్తులో తేలిందన్నారు. నిందితుడు మాస్క్, టోపీ ధరించి, తన మోటార్ సైకిల్ నెంబర్ ప్లేట్ మార్చి, ఫోన్‌ను ఫ్లైట్ మోడ్‌లో పెట్టి, స్కూటీపై వెళ్తున్న మహిళలను టార్గెట్ చేస్తూ వారి మెడలోని బంగారు చైన్‌లను లాక్కొని పరారవుతూ వచ్చాడన్నారు. అరెస్ట్ సమయంలో అతని వద్ద నుంచి బైక్, 112.784 గ్రాముల బంగారం (5 బంగారు తాడులు, 10 గ్రాముల బంగారు ముక్క) స్వాధీనం చేసుకున్నామ న్నారు. ఈ కేసును పరిష్కరించడానికి గాను 250 సిసిటివి కెమెరాలను పరిశీలించి, 5 ప్రత్యేక బృందాలతో పనిచేసి నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశామన్నారు. ఈ కేసుకు సంబంధించి రామచంద్రపురం సిఐ, ద్రాక్షారామం ఎస్ఐ, క్రైమ్ సిబ్బందిని ఎస్‌పి అభినందిం చారు. ఈ కేసు చేదనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి ఎస్‌పి క్యాష్ రివార్డ్ అందించారు.

పాము కాటుకుతో మహిళ మృతి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

పాము కాటుకు గురై ఒక మహిళ మతి చెందిన సంఘటనపై పోలీసు కేసు నమోదు చేశారు. శుక్రవారం వారి వివరాల ప్రకారం వెలిచేరు గ్రామానికి చెందిన పల్లికొండ కుమారి(40) గురువారం రాత్రి సమయంలో పక్కింట్లో ఉన్న వారికి పాలు ఇవ్వడానికి వెళుతోంది. ఈ సమయంతో ఆమెను గుర్తుతెలియని పాము కాటుకు వేసినట్టు అనిపించడం తో వెంటనే విషయాన్ని భర్త అన్న వరానికి తెలియ జేసింది. వెంటనే ఆమెను రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి హుటాహుటిన తీసుకెళ్లారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

ప్రజాశక్తి - సీతానగరం

మండల కేంద్రమైన సీతానగరంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. విఆర్ఒ నందీశ్వరరావు ఆదేశాల మేరకు ఈ చర్య తీసుకున్నారు. కైలాసగిరి ఇసుక రేవు నుంచి గొల్లల రేవు మీదుగా అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందింది. అధికారులు తనిఖీకి వస్తున్నారనే సమాచారం తెలుసుకున్న కొందరు ఇసుక ట్రాక్టర్ డ్రైవర్లు, అప్పటికే లోడ్ చేసిన ఇసుకను డంపింగ్ చేసి ఖాళీ ట్రాక్టర్లతో అక్కడి నుంచి వెళ్లిపోయారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి - కరప

మండలంలోని జడ్.భావారం గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు గురువారం అర్ధరాత్రి దాడి చేశారు. ఈ దాడిలో 8 మందిని అదుపులోనికి తీసుకున్నట్లు ఎస్ఐ టి.సునీత తెలిపారు. వారి నుంచి రూ.38 వేలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మహిళ మెడలో గొలుసు చోరీ

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని పి.మల్లవరంలో శుక్రవారం మహిళ మెడలో బంగారు పుస్తెలుతాడు దొంగలు చోరీ చేశారు. పోలీసు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక రంగా విగ్రహం వద్ద తెల్లవారు జామున వాకిలి తుడుస్తున్న నూకల నాగమణిని మోటారు సైకిల్ పై ఇద్దరు వ్యక్తులు వచ్చి గాడిమొగ ఎలా వెళ్లాలని అడిగారు. దారి చెప్పిన తరువాత వంగి తుడుస్తున్న మహిళ మెడలో 2 కాసుల బంగారు పుస్తెలు తాడును లాక్కుని పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కోరంగి పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

జెసిబి, ట్రాక్టర్ల స్వాధీనం

ప్రజాశక్తి - గోపాలపురం

చింతలపూడి కాలువ గట్టులను అక్రమంగా తవ్వుతున్న జెసిబి, ట్రాక్టర్లను సీజ్ చేసినట్టు ఎస్ఐ పి.మనోహర్ తెలిపారు. శుక్రవారం గుడ్డిగూడెం సమీపంలో చింతలపూడి కాలువ మట్టి గట్లను అక్రమంగా తవ్వుతున్న సమాచారంపై జెసిబి, మూడు ట్రాక్టర్లను సీజ్ చేసి బైండోవర్ చేసినట్లు తెలిపారు.

వైసిపి రాష్ట్ర గ్రీవెన్స్ ప్రధాన కార్యదర్శిగా సత్యకల్యాణి

ప్రజాశక్తి - ఆలమూరు

కలవచర్లకి చెందిన వైసిపి నాయకురాలు వనుం సత్యకల్యాణి రాష్ట్ర గ్రీవెన్స్ విభాగానికి సంబంధించి ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఆమె తాడేపల్లి లోని పార్టీ కేంద్ర కార్యాలయానికి భర్త వనుం గోవిందు (ప్రొఫెసర్)తో వెళ్లి వైసిపి రాష్ట్ర అధ్యక్షులు వైఎస్.జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు శుక్రవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ వైసిపి జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి సహకారంతో ఈ నియామకం జరిగిందని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించుకోవాలి

ప్రజాశక్తి - రావులపాలెం

ప్రతీ రైతు ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా ధాన్యాన్ని విక్రయించుకొని మద్దతు ధరను పొందాలని రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ అన్నారు. శుక్రవారం గోపాలపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో 'పల్లవారిపాలెం పంచాయతీ'

ప్రజాశక్తి - ముమ్మిడివరం



చిక్కం వెంకట పద్మజ, సర్పంచ్

గడచిన ఐదేళ్లలో రూ.2.10 కోట్ల వ్యయంతో పళ్ళ వారి పాలెం గ్రామాన్ని అభివృద్ధి చేశానని గ్రామ సర్పంచ్ పళ్ళ వెంకట పద్మజ శుక్రవారం'ప్రజాశక్తి'కి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటి వరకు పలు వార్డులలో రూ.20లక్షల వ్యయంతో ఏడు చోట్ల సిసి రోడ్లు నిర్మించామని అన్నారు. జల జీవన్ మిషన్ పనుల్లో భాగంగా 2786 మీటర్ల పైపులైను పనులు పూర్తి చేసి, 260 కుటుంబాలకు ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు ఇచ్చామని అన్నారు. అలాగే రూ.20 లక్షల వ్యయంతో సచివాలయ భవనం, రూ.17.5 లక్షలతో వెల్ నెస్ సెంటర్, రూ.21.8 లక్షల వ్యయంతో రైతు భరోసా కేంద్రాలను నిర్మించామన్నారు. పల్లె పండగ నిధులు రూ.5.94లక్షలతో పళ్ళ వారుపాలెం, చింతలపూడి పాలెంలలో ఒక్కొక్క రోడ్డు నిర్మించినట్లు తెలిపారు. మండల పరిషత్ నిధులు(15వ ఆర్థిక సంఘం) రూ.62 వేలతో శ్రీ వెంకటేశ్వర ఆలయం వద్ద సిసి రోడ్డు, అదే విధంగా రూ.కోటితో టెంపుల్ ను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. రూ.3.5 లక్షల వ్యయంతో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం నిర్మాణ దశలో ఉందన్నారు. గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు స్థానిక ఎంఎల్ఎ, పార్లమెంటు సభ్యులు ద్వారా ఎంపి ల్యాడ్స్ నిధులు సేకరించిగ్రామాలలో మరిన్ని మౌలిక సదుపాయల కల్పనకు ప్రతిపాదనలు తయారు చేసి నివేదించామన్నారు. నిధు లు మంజూరైతే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టెందుకు సిద్ధంగా ఉన్నామని ఆమె తెలిపారు.



పి.గన్నవరం సొసైటీలో పశువుల దాణా అమ్మకాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ గిడ్డి, ఛైర్మన్

పిఎసిఎల్‌లో పశువుల దాణా పంపిణీ

ప్రజాశక్తి- పి.గన్నవరం

పి.గన్నవరంలో శ్రీ భువనేశ్వరి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలో రైతులకు పశువుల దాణా శుక్రవారం పంపిణీని ఎంఎల్ఎ ప్రారంభించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ ముందుగా సహకార జెండా ఆవిష్కరించి 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు ప్రారంభించి సభ్యులు, రైతులతో కలిసి సహకార ప్రమాణ స్వీకారం చేయించారు. నాణ్యమైన పశువుల దాణా సొసైటీల ద్వారా పాడి రైతులకు అమ్మకాల పంపిణీ చేశారు. త్వరలోనే పి.గన్నవరం నియోజవర్గంలోని 26 సహకార సంఘాలకు అగ్రికల్చర్ డ్రోన్లను సబ్సిడీతో అందించేలా ప్రతిపాదన సిద్ధం చేశామన్నారు. రైతులకు సాంకేతిక సహాయం, ఆధునిక వ్యవసాయ సౌకర్యాలు అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో పి.గన్నవరం సొసైటీ ఛైర్మన్ సాధనాల వెంకట సత్య నారాయణ, వివిధ సహకార సంఘాల ఛైర్మన్‌లు, డైరెక్టర్లు, రైతులు, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



పాదలాడలో సిసి రోడ్డును ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ దేవ వరప్రసాద్

రహదారుల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-రాజోలు

రహదారుల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాజోలు ఎంఎల్ఎ దేవ వర ప్రసాద్ అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రహదారులకు మహర్దశ వచ్చిందని ఆయన అన్నారు. రాజోలు మండలంలోని పొదలాడ గ్రామంలో గురువారం రూ.50 లక్షల ఎంజిఎన్ఆర్‌జిఎస్ నిధులతో పొదలాడ లాకు సెంటర్ వద్ద ఆర్అండ్‌బి రోడ్డు నుంచి ఒక కిలోమీటర్ సిసి రోడ్డును ఎంఎల్ఎ ప్రారంభించారు. 2019-24 మధ్య రాష్ట్ర రహదారుల పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంపై దష్టి పెట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అంతర్గత రహదారులతో పాటు ప్రధాన రహదారులను అభివద్ధి చేసి చూపించామన్నారు. ఇటువంటి ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాజోలు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్య, నియోజకవర్గ పరిశీలకులు చిటికెల రామ్మోహన్ రావు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.



అంబాజీపేటలో ఇరిగేషన్ స్టేట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు పుట్టినరోజు వేడుకల్లో కూటమి శ్రేణులు

ఘనంగా వెంకటేశ్వరరావు పుట్టినరోజువేడుకలు

ప్రజాశక్తి - అంబాజీపేట

అంబాజీపేట సెంటర్‌లో కూటమి శ్రేణులు ఆధ్వర్యంలో ఎపి ఇరిగేషన్ శాఖ డైరెక్టర్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కేకు కట్ చేసి కూటమి శ్రేణులకు పంచి భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు సేవలు అందించాలంటూ అభిలాషిస్తూ కూటమి శ్రేణులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కో-ఆర్డినేటర్ డివివి.సత్యనారాయణ, అంబాజీపేట ఎఎంసి ఛైర్మన్ చిట్టూరి శ్రీనివాస్, సొసైటీ చైర్ పర్సన్ అరిగెల సూరిబాబు, కొర్లపాటి డిల్లీ, అరిగెల బలరామ్మూర్తి, రవణం రాము, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, డి.సాయికష్ణ, సుంకర బాలాజీ, కొర్లపాటి గోపి, మైపాల తాతాజీ, కూటమి శ్రేణులు అభిమానులు పాల్గొన్నారు.



భీమనపల్లిలో సహకార జండా ఆవిష్కరిస్తున్న సొసైటీ అధ్యక్షులు ఆకేటి పెద్ద


సహకార సంఘాల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

సహకార సంఘాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని సహకార సొసైటీ అధ్యక్షులు ఆకేటి శ్రీనివాస్(పెద్ద) తెలిపారు. భీమనపల్లి సహకార సంఘం వద్ద శుక్రవారం 72 వ అఖిలభారత సహకార వారోత్సవాలను నిర్వహించారు.ఈ సందర్భంగా సప్త వర్ణ సహకార జెండాను సొసైటీ అధ్యక్షులు పెద్ద ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సహకార సంఘాల సామర్థ్యం, జవాబుదారీ తనం, పారదర్శకత పెంపొందించేందుకు కంప్యూటరీరణ వైపు అడుగులు వేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి సభ్యుడు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఆక్వా కల్చర్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ దేశంశెట్టి లక్ష్మీనారాయణ, సొసైటీ డైరెక్టర్ బేసి గోపికృష్ణ, నీటి సంఘ అధ్యక్షులు మంచెం బాబి, దేవస్థానం చైర్మన్ సూదా రామకోటి, సొసైటీ సభ్యులు ఆకుల వెంకటరెడ్డి నాయుడు, చీకట్ల సత్తిబాబు, డివి.రావు, యాళ్ల సత్తిబాబు, కోలపల్లి ఈశ్వర భగవాన్, దేశంశెట్టి మురళి,. అనంతేగేశ్వరరావు, జంపన సుమన్ వర్మ, సిఇఒ పి.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సహకార వారోత్సవాలు

కాట్రేనికోన: మండల వ్యాప్తంగా ఉన్న ఏడు పిఎసిఎస్ కార్యాలయాలు వద్ద సహకార పతకాలను సంఘ ఛైర్మన్లు విష్కరించారు. అఖిలభారత సహకార వారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఆయా పి ఎస్‌సిఎస్‌ల వద్ద నిర్వహించారు. ఆయా కార్యక్రమంలో సంఘ ఛైర్‌పర్సన్లు టి.శ్రీనివాస్, నూకల మూర్తి, మంతెన సూరిబాబు రాజు తదితరులు పాల్గొన్నారు.



సాయిరామ్‌ను పూలమాలతో సత్కరిస్తున్న సర్పంచ్ తదితరులు

ఘనంగా సాయిరామ్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

బండారులంక శ్రీ బాసిన విశ్వనాథం కళ్యాణ మండపంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెరుకూరి సాయిరామ్ పుట్టినరోజు వేడుకను గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి గజమాలతో సాయిరామ్‌ను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అమలాపురం కిమ్స్ హాస్పి టల్ వారిచే అభిమానులు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరాలనులను ఆయన ప్రారంభించారు. ఈ క్యాంపులో గైనకాలజీ, ఆర్థోపెడిక్, పిడియాట్రిక్, కంటి వైద్య, జనరల్ మెడిసిన్ వైద్య నిపుణులు పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు పిచ్చుక శ్యామ్, చింత శంకర్ మూర్తి, టిడిపి నాయకులు పెనుమాల ఏడుకొండలు,తులా రాంబాబు, కొల్లు అంబేద్కర్, కాసిన బాబి, బండి సుబ్బారావు, ఈతకోట రాజేష్, తుల సతీష్, పెనుమాల రమణ తదితరులు పాల్గొన్నారు.

మనోబంధు ప్రచార పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక కలెక్టరేట్ నంద మనోబంధు ఫౌండేషన్ ప్రచార క్యాంపెయిన్ పోస్టర్‌ను కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ మనోబంధు ఫౌండేషన్ జిల్లా రెడ్ క్రాస్ సభ్యులు డాక్టర్ శర్మ తదితరులతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మనోబంధు ఫౌండేషన్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తు న్న క్యాంపైనింగ్ అక్టోబర్ 23 నుండి నవంబర్ 18 వరకు సామాజిక సేవా కార్యక్రమం కొనసాగుతొందని ఈ అవకాశాన్ని మతిస్థిమితం లేని అనాధలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి పి .ఎస్ శర్మ రెడ్ క్రాస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ బోస్

వైసిపి కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి - రామచంద్రపురం

ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రయివేటీకరణ పట్ల వైసిపి ప్రజా ఉద్యమం చేపట్టామని ఎంపీ బోస్ అన్నారు. వైసిపి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టిందని అది విజయవంతంగా కొనసాగుతోందని వివరించారు. శుక్రవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైసిపి అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ చింత అనురాధ, పార్టీ అబ్జర్వర్ చింతలపూడి శ్రీనివాసరాజు, రామచంద్రపురం పార్టీ ఇన్‌ఛార్జి పిల్లి సూర్యప్రకాష్, జిల్లా నాయకులు జక్కంపూడి విజయలక్ష్మి, మున్సిపల్ చైర్పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, రామచంద్రపురం ఎంపిపి అంబటి భవాని, మహిళ విభాగం నాయకులు ఎల్లమెల్లి సతీష్ కుమారి, నాయకులు వాసంశెట్టి శ్యామ్, పెట్ట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-మామిడికుదురు

రాజ్యాంగ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని సమాయత్త సమావేశం నిర్ణయించింది భూపతి వెంకటపతి అధ్యక్షతన శుక్రవారం మామిడికుదురు అంబేద్కర్ కమ్యూనిటీ హాలు నందు సమావేశము జరిగింది ముఖ్యఅతిథిగా విచ్చేసిన మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుమర్తి రవి మాట్లాడారు. ఈ నెల 26న మూడు గంటలకు అంబేద్కర్ భవన్ అమలాపురం నందు రాజ్యాంగ దినోత్సవం సభ నిర్వహిస్తారన్నారు. సభకు ప్రజా సంఘాలు ప్రజాస్వామిక వాదులు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఈ సమావేశం తీర్మానించిందన్నారు. ఈ సమావేశంలో బొంతు మణి రాజు, మానవ హక్కుల రాష్ట్ర కార్యదర్శి వేడిద రాజేష్, ముత్యాల శ్రీనివాసరావు, కలిగితి పల్లంరాజు, నూటుకుర్తి సత్యనారాయణ, భత్తుల జనార్ధన రావు, మట్టా సత్తిబాబు, జె.సత్యానందం తదితరులుపాల్గొన్నారు.



అనాతవరలోని న్యాయ విజ్ఞాన సదస్సు లో మాట్లాడుతున్న జడ్జి

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - ముమ్మిడివరం

రాజ్యాంగంలో పొందు పర్చబడిన బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని ముమ్మిడివరం మండల లీగల్ సర్వీసెస్ కమిటి ఛైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ రహంతుల్లా సూచించారు. మండలంలోని అనాతవరం పిఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రదానోపాధ్యాయిని కె.రాధ అధ్యక్షతన చిల్డ్రన్స్ డే వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సుకు జడ్జి రహంతుల్లా ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ భారత తొలి ప్రధాని చాచా నెహ్రూ జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకోవడం తో పాటు రాజ్యాంగం బాల బాలికలకు ప్రత్యేక హక్కులను కల్పించిందన్నారు. వాటి పరిరక్షణకు ప్రభుత్వాలు, పౌరులు చిత్తశుద్ధితో కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. నిర్బంధ విద్యాహక్కు చట్టం ప్రకారం 14 ఏళ్ల లోపు బాల బాలికలంతా పాఠశాలల్లోనే ఉండాలని, వారిని పనిలో పెట్టుకుంటే చట్టరీత్యా నేరమని, చట్ట ఉల్లంఘనకు పాల్పడిన వారికి కఠినంగా శిక్షిస్తామని వివరించారు. బాలబాలికలంతా చక్కని చదువులు చదివి ఉత్తమ పౌరులుగా దేశానికి మంచిపేరు తీసుకురావాలని సూచించారు. తొలుత నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు వడ్డి నాగేశ్వరరావు ఎస్ఐ డి.జ్వాలాసాగర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మధుమేహంపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ప్రతి ఒక్కరూ మధుమేహంపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధి కారి డాక్టర్ ఎం.దుర్గారావుదొర సూచించారు. ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని నగర పంచాయతీ పరిధిలోని జిల్లా కార్యాలయాల ప్రాంగణంలో స్థానిక డిఎంహెచ్ఒ కార్యాల యం ఆవరణలో శుక్రవారం జరిగిన మెడికల్ క్యాంపును ఆయన ప్రారంభించారు. అనంతరం శిబిరం లో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ బిఎస్‌కె ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ సుమలత, వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రత కోసమే డ్రంక్ అండ్ డ్రైవ్

ప్రజాశక్తి - ఆలమూరు

మండల పరిధిలోని వివిధ కూడళ్లలో రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్.విద్యాసాగర్ తమ సిబ్బందితో కలిసి శుక్రవారం రహదారి భద్రత కోసం ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్‌లు ధరించాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ తనిఖీల్లో ముగ్గురిపై కేసులు నమోదు చేశారు.

రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో గ్రామ సభ

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చొప్పెల్ల, నర్సిపూడి సచివాలయాలలో రెవెన్యూ ఆధ్వర్యంలో జాయింట్ ఎల్‌పిఎంలకు సంబంధించి శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో సహాయ సంచాలకులు, సర్వే, భూ రికార్డులుడిప్యూటీ తహశీల్దార్ సిహెచ్.మంగపతి రావు మాట్లాడుతూ జాయింట్ ఎల్ పి ఎం లు ఉన్నట్లయితే రైతులు వెంటనే సబ్ డివిజన్ చేయించుకోవాలని దీని గడువు డిసెంబర్ నెలాఖరుతో ముగిస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దంగేటి చంద్రకళ బాపనయ్య, కూటమి నేత నైనాల శ్రీరామచంద్రమూర్తి, కార్యదర్శి పి.వెంకటలక్ష్మి, వీఆర్వో సూర్య ప్రకాష్, సర్వేర్లు, రైతులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళాలు

ప్రజాశక్తి - మామిడికుదురు

కాకినాడకు చెందిన ఇనుగంటి అనిల్ కుమార్ సువర్ణ దంపతులు, వారి కుటుంబ సభ్యుల రూ. 10వేలు, ఆలమూరు మండలం మడికి చెందిన ముసునూరి శేషగిరి రావు వెంకట రాజేశ్వరి దంపతులు. కుటుంబ సభ్యులు బాలబాలజీ నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.25,116 విరాళముగా సమర్పించారని ఆలయ సహాయ కమిషనర్ ఎం.సత్యనారాయణ రాజు శుక్రవారం తెలిపారు. దాతలు ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేసి శ్రీ స్వామివారి చిత్రపటములు అందజేసినారన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని గుమ్మిలేరు గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు ఆధ్వర్యంలో వృద్ధులకు శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న నేపథ్యంలో చలి తీవ్రత పెరుగుతున్న కారణంగా ఈ దుప్పట్లుఉపయోగ పడతాయన్నారు. వృద్ధులు ఏటువంటి ఇబ్బందులు పడకూడదని భావించి సర్పంచ్ రాంబాబు దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమని గ్రామస్తులు అన్నారు.